## కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన జిల్లా అధికారి

హత్నూర, నవంబర్ 4: మండలంలోని గుండ్లమాచునూర్, దౌల్తాబాద్, బోర్పట్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి నర్సింహారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆర బెట్టే ధాన్యంలో తేమశాతం 17కు తక్కువ వచ్చేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు తెలిపారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ అరుణ, ఏవో శ్రీనివాస్‌రావు, ఏఈవో ప్రేంరాజ్, రైతులు పాల్గొన్నారు.

## వాహన తనఖీలు పకడ్బందీగా చేపట్టాలి

న్యాల్‌కల్, నవంబర్ 4: పొరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలిన అధికారి వెంకటకృష్ణన్ వెలన్ అన్నారు. శనివారం మండలంలోని తెలంగాణ–కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని హుస్సెల్లి, మల్గి గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద వాహనాల రాకపోకల నమోదు, స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులతో మాట్లాతుడూ అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24గంటల ప్రత్యేక నిఘ ఉంచి, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. ఆయా రాష్ట్రాల నుంచి డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రాకుండా చూడాలన్నారు. సరైన పత్రాలు లేకుంటే వాటిని సీజ్ చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద అధికారుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జహీరాబాద్ డీఎస్పీ రఘు, మండల తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, హద్నూర్ ఎస్ఐ రామానాయుడు ఉన్నారు.



చెక్‌పోస్టులో రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు వెంకటకృష్ణన్ వెలన్



మనూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కోహీర్ : వెంకటాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు

# లోకల్ అభ్యర్థిని గెలిపించండి

- నిరంతరం సేవలందిస్తా..
- మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, నవంబర్ 4: సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను పొందిన ప్రతిఒక్కరూ తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కోరారు. శనివారం మండలంలోని వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నాయకులకు జహీరాబాద్ ప్రజలంటే ఎలాంటి ప్రేమ, గౌరవం ఉండదని స్పష్టం చేశారు. అన్ని వర్గాలను సమదృష్టితో చూసే పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, సర్పంచులు రాజశేఖర్, రమేశ్, కృష్ణ, రవికిరణ్, మండల అధ్యక్షుడు నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, రత్నం, రాజు, మాణయ్య గౌడ్, అంజయ్యగౌడ్, ఆనంద్, నర్సింహులు, మొల్లయ్య, సందీప్, సిద్ధప్ప పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మనూరు మండల పరిధిలోని దుదగొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులకు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ సమీపంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విఠల్‌రావు, ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, బెల్లాపూర్ ఎంపీటీసీ రాజాశేఖర్‌రెడ్డి, నాయకులు పండరి, అశోక్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



కోహీర్ : ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

### అభివృద్ధి చూసి ఆదరించండి

మనూరు, నవంబర్ 4 : అభివృద్ధి చూసి ఆదరించి మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముగ్దుంపూర్, తుమ్నూర్, రాణాపూర్, మాయికోడ్, మనూరు, దుదగొండ, మాయికోడ్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నాడు రైతుల బాదలు పట్టించుకోని నాయకులు నేడు రైతులకు మేలు చేస్తామని చెప్పుకొస్తున్నారన్నారు. నారాయణఖేడ్ నియోజిక వర్గం గతంలో అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి స్థానిక నాయకులు భూములు పెంచుకున్నారన్నారు. నేడు ఖేడ్ నియోజకవర్గం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు.




## అందోల్ వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

మునిపల్లి, నవంబర్ 4 : జోగిపేట పట్టణంలో నిర్వహించిన అందోల్ బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనా నికి మండలంలోని నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లినట్లు యువత విభాగం మండల అధ్యక్షుడు మునిపల్లి ఆనంద్ రావు తెలిపారు. శనివారం మండలంలోని కంకోల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి అందోల్ సమావేశానికి భయల్‌దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ భారీ మెజర్టీతో గెలుపొందడం ఖాయం అన్నారు.



మునిపల్లి : కంకోల్ నుంచి బయాలుదేరిన బీఆర్ఎస్ నాయకులు



వట్‌పల్లి : యువగర్జనకు తరలిన యువ నాయకులు

## పబ్లిక్ నోటీసు

మా క్లయింటు అయిన M/s.వి.వి.ఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణ, రిప్రెసెంటెడ్ బై చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (100% share holder) వాకా వాసుదేవ రావు వారి ఇంస్ట్రుక్షన్స్ ప్రకారం ఇచ్చు పబ్లిక్ నోటీసు. మా క్లయింటు అయిన M/s. వి.వి.ఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, వారు తెలంగాణ రాష్ట్రం లోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోను చాలా సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారము నిర్వహిస్తున్నారు, సదరు మా క్లయింట్ కంపెనీ పూర్వపు డైరెక్టర్ అయిన యక్కల అదిశేషు అను అతను మా క్లయింట్ కంపెనీ లో అక్రమాలకు పాల్పడుట వలన మా క్లయింట్ అతన్ని మందలించి నందున 2013 వ సంవత్సరములో మా క్లయింట్ కంపెనీ directorship కి resign చేసి వెళ్ళిపోయినాడు తదుపరి దుర్బుద్ధితో, మోసపూర్వితముగా వ్యవహరించుచూ కొంత మంది మోసపూరిత వ్యక్తులతో అనగా 1) పి. విజయ కుమార్, 2) మహంతి ప్రసాద్, 3) యద్లపల్లి కార్తీక్ సురేష్ లతో చేతులు కలిపి మా క్లయింట్ కంపెనీకి సంబందించిన స్థిరాస్తులను తప్పుడు దస్తావేజులు సృష్టించి సదరు మా క్లయింట్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్లు అని చెప్పి తిరుగుతూ కొంత మంది ప్రజలను నమ్మించి సదరు మా క్లయింట్ కంపెనీ ఆస్తులను అమ్ముటకు ప్రయత్నాలు చేయుచున్నారు అని తెలిసినది. కావున ఎవరైనా సదరు మా కంపెనీ కి సంబందించిన స్థిరాస్తులను సదరు యక్కల ఆదిశేషు, యద్లపల్లి కార్తీక్ సురేష్ మరియు ఇతరులు ఇంకా ఎవరైనా ద్వారా transaction చేసుకొని కొనుగోలు చేసుకున్న యడల మా క్లయింట్ కంపెనీ కి సదరు కొనుగోలు అమ్మకాలతో ఎలాంటి సంబందములు లేవు మరియు మా క్లయింట్ కంపెనీ కి సదరు యక్కల ఆదిశేషు మరియు ఇతరులు ఎవరైనా transaction చేసిన డీడ్స్ కు ఎలాంటి బాధ్యులు, బద్దులు కారు, సదరు మా క్లయింట్ కంపెనీకి సదరు యక్కల ఆదిశేషు మరియు ఇతరులకు ఎవరికి ఎలాంటి సంబంధం లేదు. అలాంటి లావాదేవీలు చట్టరీత్యా చెల్లవని యవన్మందికి తెలియచేయడమైనది.

మచిలీపట్నం
తేది: 04-11-2023

వై.వి.నాగభూషణరావు, వై.వెంకట రామయ్యనాయుడు
న్యాయవాదులు, సెల్: 98666 35657, 98489 86040
11/172, చెమ్మనగిరిపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

## 'గూడెం' ఏకగ్రీవ మద్దతు తెలిపిన వడ్డెర సంఘం

బొల్లారం, నవంబర్ 4: పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని అరవ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవ వడ్డెర సంఘం అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను సన్మానించి ఏకగ్రీవ మద్దతు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డెరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మున్సిపల్ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## నిరుపేదల సంక్షేమంపై మరింత దృష్టి

చౌటకూర్, నవంబరు 4 : మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల సంక్షేమంపై మరింతగా దృష్టి సారిస్తామని అందోలు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ అన్నారు. మండలంలోని శివంపేట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీజైపాల్‌రెడ్డి, అందోలు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్‌తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా చక్రియాల గ్రామంలోని లక్ష్మీఅనంతపద్మనాభస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు.



సుల్తాన్‌పూర్‌లో ఓటు వేయమని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్